నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు

పాన్‌గల్, జూన్ 4: రైతులకు నకిలీవి త్తనాలు అమ్మితే విత్తన దుకాణాలపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఇన్ చార్జి ఏవో మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో పలు ఫర్టిలైజర్ దుకాణాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని, నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విత్తనాలు అమ్మిన తర్వాత వివరాలు తప్పకుండా రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ దుకా ణాల యజమానులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తకోట, జూన్ 4 : కొత్తకోట పట్ట ణానికి చెందిన విశ్వనాథచారి మంగళ వారం తెల్లవారుజామున గుండెపో టుతో మృతి చెందాడు. విషయం తెలు సుకున్న స్వర్ణకార నేతలు ఆయన పార్థి వదేహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం బాధిత కుటుం బానికి రూ.5వేల ఆర్థిక సాయం అంద జేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో వెంకటాచారి, నాగరాజు, గిరిరా జాచారి ఉన్నారు.

నివాళులర్పిస్తున్న స్వర్ణకార నేతలు

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు, జూన్ 4 : ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు కోరారు. మంగళవారం విలేకరులతో మాట్లాడిన ఆయన ఈనెల 6న జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉపాధి సమస్యల పరిష్కారానికి ,రోజు వారి కూలీ రూ. 600 చెల్లించాలని, పనిము ట్లకు రోజుకు రూ. 20 ఇవ్వాలని, కొలత లతో సంబంధం లేకుండా కూలీ ఇవ్వా లని, మేట్ల వ్యవస్థను పునరుద్ధరించాలనే డిమాండ్లతో ధర్నా చేస్తున్నట్లు ప్రకటిం చారు. వెంటనే ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కోరారు. లేకపోతే పెద్దఎత్తున పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

డివైడర్‌ను ఢీకొని ఆరుగురికి గాయాలు

ఉండవెల్లి, జూన్ 4: హైదరా బాద్ నుంచి కర్నూల్ వెళ్తున్న కారు డ్రైవర్ అజాగ్రత్తతో డివైడ ర్‌ను ఢీకొనగా.. ఆరుగురికి గాయాలైన ఘటన మంగళ వారం చోటుచేసుకున్నది. స్థాని కుల వివరాల ప్రకారం.. హైదరా బాద్‌కు చెందిన విన య్, యస్మిత, దీపిక, మనోజ్, మమత, మున్నా డ్రైవర్‌తో కలిసి కారులో కర్నూల్‌కు వెళ్తున్నారు. ఉండవెల్లి శివారులోకి రాగానే డ్రైవర్ నిద్రమత్తు, అజాగ్రత్తతో రోడ్డుపక్కనున్న రేలింగ్, డివైడ ర్‌ను కారు ఢీకొన్నది. ఆరుగురికి తీవ్ర గాయా లు కావడంతో హైవే అంబులెన్స్‌లో కర్నూల్ దవాఖా నకు తరలించారు.

క్షతగాత్రులను కర్నూల్ దవాఖానకు తరలిస్తున్న హైవే సిబ్బంది

చినుకు పడితే చిత్తడే..

జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రాంగణంలో చేరిన వర్షపు నీరు

అయిజ, జూన్ 4: చిన్నపాటి జల్లులకే ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం చిత్తడిగా మారుతోంది. పట్టణంలోని జెడ్పీ బాలు ర ఉన్నత పాఠశాలలో ఇటీవల కురిసిన చిరుజల్లులకే వర్షపు నీరు చేరి చెరువులా మారింది. పాఠశాల ప్రాంగ ణం లోత ట్టుగా మారడంతో వర్షం నీరు పాఠశాల లోకి చేరింది. 600మంది విద్యార్థులకు పైగా విద్యాభ్యాసం చేస్తున్న పాఠశాల ప్రాంగణంలో నీరు చేరుతుండడంతో పాఠశాల తెరిస్తే విద్యార్థులు, ఉపాధ్యా యులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో నైనా పాఠశాల ప్రాంగణంలో మట్టిని పోయించి నీరు నిల్వ లేకుండా చేయా లని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

గాలివాన బీభత్సం

- కూలిన చెట్లు, రైస్ మిల్, ఎగిరిపోయిన రేకులు

ఎగిరిపోయిన రైస్‌మిల్ రేకులు

గద్వాల అర్బన్, జూన్ 4 : మండ లంలో మంగళవారం సాయంత్రం ఉరు ములతో కూడిన గాలి వాన బీభత్సం సృష్టించింది. దీంతో మండలంలోని శెట్టి అత్మకుర్ ప్రధాన రహదారి పక్కన ఉన్న రెండు వృక్షాలు విరిగి రోడ్డుపై పడడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. దాదాపు 2గంటలపాటు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో సమాచారం అందుకున్న గద్వాల రూరల్ ఎస్సై ఘట నా స్థలానికి చెరు కొని వృక్షాలను తొలగించి ట్రాఫిక్ సమ స్యను తీర్చారు. అలా గే మండలంలోని గోనుపాడు గ్రామ సమీపంలో నూత నంగా నిర్మిస్తున్న రైస్‌మిల్లు రేకులు గాలి వానకు ఎగిరి ఖాళీ ప్రదేశాల్లో పడ్డాయి. రైస్‌మిల్లు కూలిపో యింది. ఈ సమ యంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందని స్థానికులు చెబుతున్నారు. రైస్‌మిల్లు కూలిపోవ డంతో పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం జరిగి నట్లు బాధితులు వాపోయారు.

ముప్పు ముంచుకొస్తోంది..

- వానకాలంపై చర్యలపై అధికారుల నిర్లక్ష్యం
- గద్వాల మున్సిపాలిటీలో పారిశుధ్యం అస్తవ్యస్తం
- ప్రధాన డ్రైనేజీల కబ్జా, పూడుకుపోయిన కందకాలు
- పట్టించుకోని పురపాలిక శాఖ

వ్యాధుల కాలం మరికొన్ని రోజుల్లో ఆరంభం కానుంది.. ఇప్పటికే అప్పడప్పడు వానలు కురుస్తూ ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి.. జిల్లా కేంద్రంలో పారిశుధ్య చర్యలు చేపట్టకుంటే ప్రాణా లకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నది. భారీ వర్షాలు కురువకముందే ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం మున్సిపాలిటీపై ఉన్నది. కానీ, ఇంతవ రకు ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కని పించడంలేదు. ఇకనైనా పురపాలిక సిబ్బంది స్పందించకుంటే పరిసరాలు అపరిశుభ్రంగా మారి అంటురోగాలు ప్రభలే అవకాశం లేకపోలేదు.

- గద్వాలటౌన్, జూన్ 4

గద్వాలలో ప్రధాన డ్రైనేజీలో పేరుకుపోయిన సిల్ట్

స్వచ్ఛత పాటిస్తే రోగాలు ధరిచేరవు. ఆరోగ్యంగా ఉంటా మన్న ఉద్దేశంతో గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టారు. రాష్ట్రంలోని అన్ని మున్సి పాలిటీలో పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకు న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఆ ఊసే లేదు. పట్టణ ప్రగతి కాదుకదా కనీస ముందస్తు చర్యలు చేపట్టేం దుకు కూడా ముందుకు రావడం లేదు. పారిశుధ్యంపై మెరు గైన చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నా ఆచ రణలో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. రోజువారీగానే కార్మికులతో పనిచేయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న ట్లుగా ప్రజల దృష్టిని మరల్చడంలో ఇటు అధికారులు, మున్సిపాలిటీ పాలకవర్గం విజయం సాధిస్తున్నారనే చెప్ప వచ్చు.

మురికివాడలు, శివారు కాలనీలపై ప్రత్యేక దృష్టి

వర్షాకాలం అంటేనే వ్యాధుల కాలం. ప్రతిఏటా మురికి వాడలు, శివారు కాలనీల్లో నివసించే ప్రజలు వ్యాధుల బారి నపడుతున్నట్లు తెలుస్తున్నది. ఆయా కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం, ఉన్న కాల్వలను సంరక్షించక పోడం. సరిగ్గా పూడిక తీయకపోడం ఇలాంటి కారణాలతో రోడ్లపైనే మురుగు నిల్వ ఉండాల్సిన దుస్థితి నెలకొన్నది. దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. ప్రజలు రోగాలభా రిన పడుతున్నారు. ఇందుకోసం పురపాలిక మురికివాడలు, శివారకాలనీలపై ప్రత్యేక దృష్టిసారించాల్సిన అవసరం ఉంది.

చెత్తపై ప్రత్యేక దృష్టి

పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయ కుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవస రం ఉంది. లేని పక్షంలో నిల్వ ఉన్న చెత్తతో భ యానక అంటురోగాలు ప్రభలే అవకాశం ఉంది. చెత్త సేకరణలో ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోకుంటే ముస్ముందు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొక తప్పదు.

కబ్జాల బారిన ప్రధాన డ్రైనేజీలు

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్రధాన డ్రైనేజీలన్నీ కబ్జాకు గురయ్యాయి. ప్రధానంగా కృష్ణారెడ్డి బంగ్లా, వడ్డేవీధి, బుర్ధాపేట, నవరంగ్ థియేటర్ ఎదుట, కృష్ణవేణి చౌరస్తా, శ్రీనివాస థియేటర్ తదితర ప్రాంతాల్లో కందకాలు, ప్రధాన కాల్వలు కబ్జాకు గురై కుదించుకుపోయాయి. దీంతో వరద నీరు ముందుకెళ్లలేని దుస్థితి నెలకొన్నది. నీరు ఎటూ వెళ్లలేక సమీపంలోని ఇండ్లల్లోకి చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వానకాలంలో ప్రజల బాధలు వర్ణతీతంగా మారుతున్నాయి. ప్రతి ఏడాది అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని ఆయా ప్రాంతాల ప్రజలు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రధాన డ్రైనేజీలపై అధికారులు దృష్టిసా రించాల్సిన అవసరం ఉన్నది.

చర్యలు తీసుకుంటున్నాం

కాలనీల్లో డ్రైనేజీలపై ప్రత్యేక దృష్టిసారించాం. ఎప్పటికప్పుడు షిల్ట్‌ను తొలగిస్తున్నాం. అలాగే ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణపై అవగా హన కల్పిస్తున్నాం. ప్రధాన డ్రైనేజీల్లో పేరుకుపోయిన షిల్ట్‌ను తొలగిం చేందుకు త్వరలోనే చర్యలు చేపడతాం. పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

– మన్సూర్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్

ముప్పై ఏండ్లుగా ప్రారంభానికి నోచుకోలే..

- నిరుపయోగంగా వాటర్ ట్యాంక్
- శిథిలావస్థకు చేరిన వైనం

అలంపూర్, జూన్ 4 : మండలంలోని లింగనవాయి గ్రామంలో మూడు దశాబ్దాల కాలం నుంచి 90వేల లీటర్ల భూఉపరితల వాటర్ ట్యాంకు నిరుపయోగంగా ఉంది. ప్రారంభానికి నోచుకొక ముందే శిథిలావస్థకు చేరుకున్నది. అప్పట్లో ఎమ్మెల్యే గడ్డం ప్రకాశ్‌రెడ్డి హయాంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అభ్యర్థన మేరకు గ్రామంలో తాగునీటి సమ స్యను పరిష్కరించేందుకు గానూ గ్రామానికి చెందిన బత్తుల కురుమూర్తి తన పొలంలో రెండు గుంటల భూమిలో వాటర్ ట్యాంకు నిర్మించేందుకు ఉచితంగా అనుమతి ఇచ్చాడు. పంచాయతీ రాజ్ శాఖ నిధుల నుంచి రూ.లక్షా ఇరవై వేలు వెచ్చించి నీటి ట్యాంక్ నిర్మించారు. గ్రామంలో ఆయా కాలనీల్లో అండర్ గ్రౌండ్ పైపు లైన్ పనులు కూడా పూర్తి చేశారు.గ్రామంలో బోరు వేస్తే నీటి చుక్క పడలేదు. గ్రామానికి చెందిన రైతు పొలంలో ఉన్న బోరు నుంచి నీటిని ట్యాంక్‌లోకి ఎక్కించగా ట్యాంక్ జల్లెడ వలే మొత్తం కారడం మొదలెట్టింది. గుత్తేదారు పనులు నాణ్యతగా చేయకపోవ డంతో ట్యాంక్ వృథాగా మారిపోయింది. నాటి నుంచి నేటి వరకు గ్రామంలో ఎంత మంది ప్రజాప్రతినిధులు, అధికా రులు వచ్చినా ట్యాంక్ పరిస్థితి మెరుగుపడలేదు.

ఉపయోగపడకపోతే కూల్చేయండి

గ్రామానికి ఉపయోగపడి నీటి సమస్య తీరుతుందని ట్యాంక్ నిర్మాణం కోసం ఉచితంగా రెండు గుంటల స్థలం ఇచ్చాను. ఒక్క రోజు కూడా గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించలేదు. ట్యాంక్ నిర్మాణం నాణ్యత లేకుండా చేప ట్టడం వల్ల నీళ్లు లీకులయ్యాయి. నాటి నుంచి నేటి వరకు ట్యాంక్‌కు మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల ట్యాంక్ శిథి లావస్థకు చేరుకున్నది. ట్యాంక్ ఎప్పుడు కూలిపడుతుందో నని ఆందోళనగా ఉంది. ట్యాంక్ సమీపంలో వ్యవసాయ పనిముట్లు, పశువులు, గేదెలు, గొర్రెలు కట్టివేస్తాం. మా కుటుంబ సభ్యులు కూడా తిరు గుతుంటాం. వాటర్ ట్యాంక్ ఎప్పుడు కూలుతుందోనని భయం భయంతో గడుపు తున్నాం. గ్రామ పంచాయతీ అధికారులు, మండల స్థాయి అధికారులు గానీ చొరవ చూపి ట్యాంక్ తొలగించి నా స్థలం నాకు అప్పగించాలి.

– బత్తుల కురుమూరి, స్థల దాత

శిథిలావస్థకు చేరిన నీటి ట్యాంకు

ఎస్‌బీఐ మేనేజర్లు బదిలీ

పాన్‌గల్, జూన్ 4 : మండలకేంద్రంతోపాటు కేతేపల్లి గ్రామాల ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్లు మంగళవారం బది లీపై వెళ్లారు. మండలకేంద్రం ఎస్‌బీఐ బ్రాంచ్‌లో పనిచే సిన మేనేజర్ అచ్చా నాగరాజు హైదరాబాద్‌లోని నిజాం పేట్ బ్రాంచ్‌కు బదిలీపై వెళ్లారు. అదేవిధంగా కేతేపల్లి ఎస్ బీఐ బ్రాంచ్‌లో పనిచేసిన పవన్‌కుమార్, వనపర్తి జిల్లా సవాయిగూడెం బ్రాంచ్‌కు బదిలీ కాగా వనపర్తి జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న ఝాన్సీ మంగళవారం బాధ్య తలు స్వీకరించారు.

బీజేపీ శ్రేణుల హర్షం

ఆత్మకూరు, జూన్ 4 : మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానంలో డీ.కె. అరుణ విజయం సాధించడంపై ఆత్మ కూరు మండల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో చివరకు 4,500 మెజార్టీతో విజయం సాధించడం హర్షనీయమ న్నారు. మండలపార్టీ ప్రతినిధులు, పార్టీ పట్టణ శ్రేణులు స్థానిక గాంధీచౌక్‌లో పటాకులు కాల్చి సంబురాలు చేసు కున్నారు. వీధి వ్యాపారులు, ప్రజలకు మిఠాయిలు తిని పిస్తూ సంతోషం వెలిబుచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అశ్విన్‌కుమార్, సూరి, ఆనంద్, బాలకృష్ణ, శ్యామ్, సమద్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో హోటల్ దగ్ధం

- రూ.7లక్షల ఆస్తినష్టం

చాయ్ తలాబ్‌లో అగ్ని ప్రమాదం సంభవించడంతో వ్యాపిస్తున్న పొగలు

కొత్తకోట, జూన్ 4 : షార్ట్ సర్క్యూట్‌తో టీ స్టాల్ దగ్ధ మైన ఘటన కొత్తకోట పట్టణంలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. పట్టణంలోని బస్టాండ్ కూడ లిలో ఉన్న చాయ్ తలబ్ టీస్టాల్‌లో మంగళవారం తెల్ల వారుజామున విద్యుదాఘాతంతో మంటలు వ్యాపిం చాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక శాఖ అధికా రులతోపాటు హోటల్ నిర్వాహకుడైన బాలుకు సమాచా రమిచ్చారు. అనంతరం దుకాణం షటర్ తీయగా ఫర్నిచ ర్‌తోపాటు సామగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు తెలిపారు. చుట్టు పక్కల మంటలు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అదుపు చేశారు. కాగా హోటల్ దగ్ధమైన ఘటనలో సుమారు రూ.7లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు

మల్లు రవి గెలుపుపై కాంగ్రెస్ సంబురాలు

పాల్కెపహాడ్‌లో సంబురాలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

గోపాల్‌పేట, జూన్ 4 : నాగర్‌కర్నూల్ పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మల్లు రవి గెలుపొందడంపై మంగళవారం గోపాల్ పేట, రేవల్లి మండలంలోని కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ పటాకులు కాల్చి సంబు రాలు నిర్వహించారు. అదే విధంగా బీజేపీ కేంద్రంలో అత్యధిక స్థానాలు గెలవడం, రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలు గెలవడంపై నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

ఆర్వోబీకి మోక్షమెప్పుడో ..?

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

మదనాపురం, జూన్ 4 : మదనాపురం రైల్వేగేట్ లెవల్ క్రాసింగ్ వద్ద తరచూ గేట్ పడుతుండడంతో వాహనదా రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ 14 రైళ్లు మాత్రమే వనపర్తిరోడ్ రైల్వేస్టేషన్‌లో ఆగుతాయి. కానీ ఎక్స్‌ప్రెస్, గూడ్స్ రైళ్లు కలిపి మొత్తం 60వరకు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటాయి. రైలు వచ్చే ప్రతిసారి 10నుంచి15 నిమిషాలు రైల్వేగేట్ పడుతుంది. హై లెవల్ వంతెన లేకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వనపర్తి నుంచి ఆత్మకూరు, అమరచింత, నారాయణపేట, దేవరకద్ర, చిన్న చింతకుంట, నర్వకు మద నాపురం రైల్వేగేట్ నుంచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ రహదా రిపై వాహనదారులకు రైల్వేగేట్ ప్రధాన ఆటంకంగా మారింది. రైలు వచ్చే ప్రతిసారి గేట్ పడుతుండడంతో రాక పోకలు స్తంభిస్తుంటాయి. అత్యవసర సాయం అందించే అంబులెన్స్‌ల్లో వెళ్లే రోగులు, గర్భిణులు తీవ్ర అవస్థలు ఎదు ర్కొన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని ప్రయాణికులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు.

హైలెవల్ వంతెన నిర్మిస్తే బాగుంటుంది

రైల్వే గేట్ పడిన ప్రతిసారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వందల సంఖ్యలో వాహనాలు నిలిచిపోతున్నాయి. హైలెవల్ వంతెన నిర్మిం చాలని పలుమార్లు రైల్వే అధికారులకు గ్రామస్తులతో కలిసి వినతిపత్రాలు అందజేసినా అధికారులు స్పందిం చడం లేదు. ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని త్వరగా హైలెవల్ వంతెన నిర్మిస్తే బాగుంటుంది.

– వాసురెడ్డి, మదనాపురం

మదనాపురం రైల్వేగేట్ లెవల్ క్రాసింగ్ వద్ద గేట్ పడడంతో నిలిచిన అంబులెన్స్, పల్లె వెలుగు బస్సు, ద్విచక్రవాహనదారులు

ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య

- అడ్మిషన్ల కోసం అధ్యాపకుల ఇంటింటి ప్రచారం

అలంపూర్, జూన్ 4: కార్పొరేట్ స్థాయికి దీటుగా ప్రభుత్వ కాలేజీల్లో మెరుగైన విద్య లభిస్తుందని, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కోసం సర్కార్ విద్యాలయాల్లోనే విద్యార్థు లను చేర్పించాలని అలంపూర్ ప్రభుత్వ కళాశాల అధ్యాప కులు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. మంగళ వారం మండలంలోని బైరంపల్లి, అలంపూర్ మున్సిపాలి టీలో ఇంటింటి ప్రచారం చేస్తూ విద్యార్థుల నుంచి అడ్మిష న్‌లు చేయించారు. ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్నారని, కావాల్సిన పాఠ్యపుస్తకాలు, స్కాల ర్‌షిప్ సౌకర్యం, కార్పొరేట్ స్థాయి వసతులు, సౌకర్యాలున్న తరగతి గదులు, క్రమశిక్షణతో కూడిన, వత్తిడి లేని ఉత్తమ విద్య అందుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ప్రభుత్వ కాలేజీల్లో చేరాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రు లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాముడు, రాజు, రాంచంద్రయ్య, రఘువీర్‌కుమార్, వెంక టరాణి, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్పించాలి

అయిజ, జూన్ 4: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా ర్థులను చేర్పించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అధ్యాపకులు తల్లిదండ్రులకు సూచించారు. మంగళవారం మండలంలోని మేడికొండ, తుపత్రాల, పులికల్, రాజాపు రంలోని పదో తరగతి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల తల్లి దండ్రులను కలిసి ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని అధ్యా పకులు ఊరూరా ప్రచారం నిర్వహించారు. 2024 ఇంటర్ ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా రాష్ట్ర, జిల్లాస్థాయిలో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని వెల్లడిం చారు. అనుభవం కలిగిన అధ్యాపకులతో విద్యాబోధన చేయ డంతోపాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతన సౌకర్యం ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేందర్, బాలస్వామి, శ్రీరాములు, చలపతిరెడ్డి, జహం గీర్ తదితరులు పాల్గొన్నారు.

అడ్మిషన్ల కోసం ఇంటింటి ప్రచారం

మల్దకల్, జూన్ 4 : మండలకేంద్రంలోని ప్రభుత్వ జూని

అలంపూర్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

అయిజ: ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరుతున్న అధ్యాపకులు

తాటికుంటలో ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

యర్ కళాశాలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ల కోసం మంగళ వారం తాటికుంట, ఎల్కూర్, విఠలాపురం గ్రామాల్లో అధ్యా పకులు పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థు లకు కల్పిస్తున్న వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు వివ రించారు. అలాగే గతంలో ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతో మంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారికి వివరించారు. పదో తరగతి పూర్తయిన విద్యార్థుల తల్లిదం డ్రులు అలోచించి ప్రభుత్వ కళాశాలలో చదివించాలని కోరారు. కార్యక్రమంలో దేవాసేనారెడ్డి, రామాంజనేయులు, గోవర్ధన్‌శెట్టి, తిమోతి, ప్రకాశ్‌శెట్టి, భాగ్యలక్ష్మి, జయరాములు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-327729-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794